www.prajasakti.com

ప్రజాశక్తి



5

సోమవారం 20 నవంబర్ 2023

తిరుపతి

21న తడలో సిఎం పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 21వ తేదీన తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడ మండలం మాంబట్టు అపాచీ పరిశ్రమ సమీపంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం 2023 సందర్భంగా పలు అభివద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో చిన్నపాటి లోపలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి అధికారులకు సూచించారు. ముందస్తు భద్రత లైజన్‌లో భాగంగా ఆదివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి సమీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి 21వ తేదీ ఉదయం 9.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి 10.20 గంటలకు మాంబట్టు సెజ్ హెలిపాడ్ చేరుకుంటారని తెలిపారు. అనంతరం 10.45 గంటలకు బహిరంగ సభ ప్రాంగణం చేరుకొని ఫోటో ఎక్జిబిషన్ సందర్శన, మత్స్యశాఖ, ఆర్‌అండ్ బి, ఇరిగేషన్ శాఖల పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలనుద్దేశించి సిఎం ప్రసంగించి. మధ్యాహ్నం 12.40 గంటలకు హెలిపాడ్ వద్ద ప్రజాప్రతినిధులతో, స్థానికులతో మాట్లాడి 1.45 గంటలకు హెలిపాడ్ నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 2.15 గంటలకు గన్నవరం తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. ఏఎస్ఎల్‌లో భాగంగా తడ మండలం మాంబట్టు సెజ్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రాంగణాన్ని సిఎం కార్యక్రమం ఏర్పాట్లపై స్థానిక సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్, జెసి డికె బాలాజీ, ఎస్పీ సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సిఎం పర్యటనకు ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. సభావేదిక వద్ద ఫోటో ఎక్జిబిషన్, సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు, సభా ప్రాంగణంలో సీటింగ్ ఏర్పాటు, తాగునీటి వసతి, నిరంతర విద్యుత్ సరఫరా, స్టాండ్ బై జనరేటర్ ఏర్పాటు, మోబిలైజేషన్, శానిటేషన్, మెడికల్ క్యాంపు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఇంటర్నెట్ సౌకర్యం, సిసిటివి కెమెరాల ఏర్పాటు, పర్యవేక్షణ, అంబులెన్స్, 108, అభివద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన శిలాఫలకాల ఏర్పాటు తదితరాల ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుపుతూ పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్డీఓలు శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, సూళ్లూరుపేట చంద్రముని, గూడూరు కిరణ్‌కుమార్, ఏఎస్పీలు కులశేఖర్, విమల కుమారి, వెంకట్రావు, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా ఆర్ అండ్‌బి అధికారి సుధాకర్ రెడ్డి, నెల్లూరు ఎస్ఈ ఏపీఎస్పీడీసీఎల్ విజయన్, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర రెడ్డి, ప్రజాప్రతినిధులు

బిగ్ స్క్రీన్... బిగ్ ఫైట్...!

- తుమ్మలగుంట గ్రౌండ్‌లో 40 అడుగుల భారీ స్క్రీన్
- ఉత్కంఠ భరితంగా భారత్- ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్
- డీజే ఎఫెక్ట్స్‌తో నేరుగా వీక్షించినట్టుగా అనుభూతి
- సుమారు 5 వేల మందికి పైగా హాజరైన అభిమానులు

బిగ్ స్క్రీన్ పై క్రికెట్ మ్యాచ్ తిలకిస్తున్న అభిమానులు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: భారత్‌– ఆస్ట్రేలియా మధ్య ఆదివారం జరిగిన వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ (బిగ్ ఫైట్)ను క్రికెట్ అభిమానులు బిగ్ స్క్రీన్ మీద వీక్షించారు. తుమ్మలగుంట వద్దనున్న కేవీఎస్ గ్రౌండ్‌లో 14 అడుగుల ఎత్తు 40 అడుగుల వెడల్పుతో భారీ బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. మ్యాచ్ తిలకించేందుకు వచ్చిన క్రీడాభిమానులకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వారి సూచనల మేరకు చిత్తూరు జిల్లా బాయ్స్ అండ్ గర్ల్స్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సౌకర్యవంతమైన వసతులు కల్పించారు. బిగ్ స్క్రీన్‌పై బిగ్‌ఫైట్ చూస్తున్న క్రికెట్ అభిమానులకు మ్యాచ్ ప్రారంభం నుంచి త్రాగు నీరు అందిస్తూ సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజన సౌకర్యం కూడా కల్పించారు.

ఆద్యంతం ఉత్కంఠ భరితంగా...

భారత్‌– ఆస్ట్రేలియాల మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. మొదట టాస్ గెలిచిన ఆస్ట్రేలియా ఫీల్డింగ్ ఎంచుకోగా భారత్ తొలిసారి బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. భారత్ బ్యాటింగ్ చేపట్టిన మొదటి పది ఓవర్లు రోహిత్ శర్మ బాగానే స్కోర్ చేసినప్పటికీ ఆ తర్వాత బ్యాటింగ్ సరిలేక పోవడంతో ఫోర్లు, సిక్సులు లేక వీక్షకుల్లో నిశ్శబ్దం ఆవహించింది.

ఆకట్టుకున్న డీజే సౌండ్స్..

బిగ్ స్క్రీన్ మీద బిగ్‌ఫైట్ తిలకిస్తున్న క్రికెట్ క్రీడాభిమానులకు స్పెషల్ ఎఫెక్ట్స్‌గా ఏర్పాటు చేసిన డీజే సౌండ్స్ ఆకట్టుకుంది. డీజే సౌండ్స్, లైటింగ్‌తో క్రీడాభిమానులకు స్క్రీన్ మీద కాకుండా నేరుగా మ్యాచ్ తిలకించామన్న అనుభూతి కలిగింది. మ్యాచ్ తిలకించేందుకు వచ్చిన క్రీడాభిమానులకు తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు దగ్గరుండి భోజనం వడ్డిస్తూ ఎంతో ఆప్యాయతను పంచుకున్నారు.

గూడూరుటౌన్: పట్టణంలోని అల్లూరు ఆదిశేషరెడ్డి గ్రౌండ్‌లో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణ ప్రజలు, క్రీడాభిమానులు ఆనంద కోలాహలాల మధ్య మ్యాచ్ చూశారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేయడానికి అనుమతించిన శాసనసభ్యులు వరప్రసాదరావు, ఆర్‌డిఓ కిరణ్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు.

సోమల: ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఇండియా ఆస్ట్రేలియా మధ్య ఆదివారం జరిగిన మ్యాచ్ క్రికెట్ అభిమానులు వీక్షించేందుకు వీలుగా మండల కేంద్రమైన సోమల ఉన్నత పాఠశాల ఆవరణంలో క్రికెట్ అభిమానులు బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. మ్యాచ్ పూర్తయ్యే వరకు బిగ్ స్క్రీన్‌లో ఫైనల్ మ్యాచ్ తిలకించే విధంగా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

తుమ్మలగుంటలో బిగ్ స్క్రీన్ పై క్రికెట్ మ్యాచ్

శోభాయమానంగా శ్రీవారి పుష్పయాగం



ప్రజాశక్తి- తిరుమల: పవిత్రమైన కార్తీకమాసంలో శ్రవణానక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం పుష్పయాగ మహోత్సవం శోభాయమానంగా జరిగింది. సువాసనలు వెదజల్లే 17రకాల పుష్పాలు, 6రకాల పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామి, అమ్మవార్ల వైభవం మరింత ఇనుమడించింది. ఈకార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ధర్మారెడ్డి పాల్గొన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో అర్చకుల వల్లగానీ, ఉద్యోగుల వల్లగానీ, భక్తుల వల్లగానీ జరిగిన దోషాల నివారణకు పుష్పయాగం నిర్వహిస్తారు. శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారంలో గల కల్యాణమండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను పట్టువస్త్రాభరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్పకైంకర్యం చేశారు. చామంతి, వక్షి, సంపంగి, సెంటు జాజులు, పొగడ, రోజా, గన్నేరు, మల్లె, మొల్లలు, కనకాంబరం, తామర, కలువ, మొగలిరేకులు, మానసంపంగి, నిత్యమల్లి, మనోరంజితం, పారిజాతం పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రాలతో స్వామి, అమ్మవార్లను అర్చించారు. ఈసందర్భంగా వేదపండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం, కష్ణ యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలను పఠించారు.

ఉద్యానవన డెప్యూటీ డైరెక్టర్‌కు సన్మానం

శ్రీవారి పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించేందుకు దాతల నుంచి పుష్పాలు సేకరించేందుకు కషి చేసిన టీటీడీ ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులును పారుపత్తేదార్ ఉమామహేశ్వర్ రెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెఈవో సదాభార్గవి, ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథం, వీజీవో నంద కిషోర్, పేష్కార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు వైద్యచికిత్సలు చేస్తున్న డాక్టర్లు

చికిత్స కన్నా నివారణే ముఖ్యం

డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రాణాలు తీసే క్యాన్సర్, గుండె వ్యాధుల విషయంలో చికిత్స కన్నా ముందస్తు నివారణే ముఖ్యమని ప్రముఖ ఎముకల వైద్యనిపుణుడు, వ్యాపార, రాజకీయవేత్త డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు అన్నారు. మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు నాయుడు సతీమణి డీకే సత్యప్రభ మూడవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రోటరీక్లబ్ ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. తిరుపతికి చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వైట్‌ఫీల్డ్ (బెంగుళూరు) సంస్థ సంయుక్తంగా గుండె, క్యాన్సర్, ఆర్థో విభాగాలకు సంబంధించి వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. సుమారు 200 మంది రోగులు శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందారు. 16 మందిని ఆపరేషన్ల నిమిత్తం తిరుపతి వైదేవి ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ రాజేష్ నాయుడు మాట్లాడుతూ గుండె, క్యాన్సర్ రోగాలను తొలి దశలోని గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయచ్చని చెప్పారు. వైదేహి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు అవుట్ లెట్స్ ప్రారంభం

నేటి నుంచి అందుబాటులో నోరూరించే చేపల పులుసు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఆరోగ్యం ఆనందం సంతప్తిని మేలవించి నోరూరించే చాపల పులుసు వంటకాలను అందించే పేరుగాంచిన 5 నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు అవుట్ లెట్స్‌ను ఆదివారం తిరుపతిలో ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ప్రత్యేకఅతిథిగా ప్రముఖ హీరోయిన్ మెహరీన్, ముఖ్యఅతిథిగా మంత్రి ఆర్కే రోజా, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు వ్యవస్థాపకులు జబర్దస్త్ ప్రేమ్ ఆర్‌పి, నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు తిరుపతి అవుట్ లైట్స్ అధినేతలు ఆవులు వంశీకష్ణ, ఎస్ ఏడుకొండలు, జి.బాలాజీ కిరణ్, కె.చంద్రశేఖర్, ఎం.సుబ్రహ్మణ్యంలతో కలసి అత్యంత వేడుకగా ప్రారంభించారు. ముందుగా ఎయిర్ బైపాస్ రోడ్డులోని పాస్పోర్ట్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు అవుట్ లెట్‌ను భూమన అభినయ్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అలాగే కేటీ రోడ్డులోని యాక్సిస్ బ్యాంకు సమీపంలోనున్న అవుట్ లెట్‌ను, కరకంబాడీ రోడ్డులోని అమెరికన్ బార్ పక్కన ఉన్న అవుట్ లెట్‌ను, ఎంఆర్ పల్లి సర్కిల్‌లోని ముత్తూట్ ఫైనాన్స్ వద్ద నున్న అవుట్ లెట్‌ను, చింతలచేను రోడ్డులోని స్టార్‌లైట్ హోటల్ ఎదురుగా ఉన్న అవుట్ లెట్ బ్రాంచులను ఎఫ్2, రాజా ది గ్రేట్ పెమ్ హీరోయిన్ మెహరీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపల పులుసు రుచులు ఒక ప్రత్యేకతను అందులో అత్యంత పేరుగాంచిన నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు వంటకాలకు ప్రజల్లో మరింత ప్రత్యేకత ఉందని తెలిపారు. హైదరాబాదు వంటి నగరాలలో జబర్దస్త్ ఆర్‌పిచే స్థాపించబడిన నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు వంటకాలు విశేష జనాదరణ పొందుతుందన్నారు. అలాంటి ప్రత్యేక రుచులతో కూడుకున్న చేపల పులుసు వంటకాలను ఆధ్యాత్మిక తిరుపతి ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. సరికొత్త రీతిలో నోరూరించే నాణ్యమైన అద్భుత రుచులతో కూడిన నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు వంటకాలను తిరుపతిలో అందుబాటులో పెట్టించిన తిరుపతిలోకి అందుబాటులోకి తెచ్చిన నిర్వాహకులు వంశీకష్ణ, ఏడుకొండలు, బాలాజీ కిరణ్, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యంలను వారు అభినందించారు. చేపల పులుసు వంటకాలలో ప్రత్యేకతను చాటుకునే నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు వంటకాలను అత్యంత నాణ్యతతో రుచికరంగా అందించి ప్రజాదరణతో మరింత అభివద్ధి పదంలో పయనించాలని ఆకాంక్షించారు. జబర్దస్త్ నటుడు ఆర్‌పి మాట్లాడుతూ చేపల పులుసు అంటే అద్భుతమైన రుచి అని అందులో నెల్లూరు పెద్దారెడ్డి బ్రాండ్ చేపల పులుసు మహా రుచి అని తెలిపారు. నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు ప్రజలకు అందుబాటులోకి తేవడంతో ప్రజల్లో విశేషఆదరణ లభించిందన్నారు. రుచితో పాటు ఆరోగ్యం సైతం అందించే ఒక ప్రత్యేక ఫార్ములా జోడించి అనుభవజ్ఞులైన వంట మాస్టర్లచే చేపల వంటకాలు తయారుచేసి అందించడం మాప్రత్యేకతన్నారు. ఇందులో భాగంగానే తమ అవుట్ లైట్లు ద్వారా తిరుపతి ప్రజలకు తమ నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు అందించడం మహాభాగ్యం అని తెలిపారు. తమ నెల్లూరు పెద్దారెడ్డి చేపలపులుసు మరింత విస్తరణలో భాగంగా చిత్తూరు అన్నమయ్య తిరుపతి జిల్లాలకు సంబంధించిన ఫ్రాంచేజీలను అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారు తిరుపతి బ్రాంచ్‌లో సంప్రదించాలని కోరారు. అత్యంత ఫేమస్ అయిన నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు వంటకాలను తిరుపతి జిల్లా ప్రజలకు అందుబాటులో తేవడం సంతోషకరమన్నారు. తిరుపతి నగరంలో ఐదు అవుట్ లైట్స్ ఏర్పాటుచేసి అత్యంత పెద్ద కిచెన్ సెంటర్ ద్వారా అనుభవజ్ఞులైన వంట మాస్టర్లతో సాంప్రదాయ కట్టెల పొయ్యపై తయారుచేసిన చేపల పులుసు వంటకాలు అందించడం తమ ప్రత్యేకత అన్నారు. నాణ్యత రుచిలో ఎలాంటి రాజీ లేకుండా నోరూరించే అద్భుత రుచుల వంటకాలను అందిస్తామన్నారు. నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు అవుట్ లైట్స్‌లో కోరమేను పులుసు, గండి, రవ్వ, చేపల పులుసు, బొమ్మిడాయిలు పులుసు, సన్న చేపల పులుసు, చేప తలకాయ పులుసు, రాగిసంగటి, వైట్‌రైస్, తమ ఔట్లెట్స్‌లో లభిస్తాయన్నారు. ఒక కేజీ చేపల పులుసును మట్టి కుండలో ఇవ్వడం మా ప్రత్యేకతని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంపీ గురుమూర్తి, మంత్రి ఆర్కే రోజా, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, టౌన్‌బ్యాంక్ ఛైర్మన్ కేతం జయచంద్ర రెడ్డి, వైసీపీ సీనియర్ నేత దొడ్డరెడ్డి సిద్ధారెడ్డి, చిల్లిస్ హోటల్స్ అధినేత అంజిలు పాల్గొని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో బిఎన్ఐ సభ్యులు, కార్పొరేటర్లు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

మట్టి అమ్ముకుని గుంతలు మిగిల్చారు

శ్రీకాళహస్తిలో..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మట్టిని దోచుకుని, రూ.5 కోట్లు కొల్లగొట్టి, తీరా రోడ్లలో గుంతలో మిగిల్చారంటూ స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిపై జనసేన, టిడిపి నాయకులు విమర్శలు చేశారు. ఆ రెండు పార్టీల అధినేతల పిలుపుమేరకు ఆదివారం 'గుంతల ఏపీకి దారేది? అంటూ జనసేన టిడిపి నాయకులు పట్టణంలోని అక్కుర్తి రోడ్డులో నిరసన తెలిపారు. రోడ్లపై వర్షపు నీరు నిల్వ చేరిన గుంతల్లో వద్ద ప్లకార్డులు చేత బట్టి జగనన్న ఇదేనా నీ అభివద్ధి అంటూ ఎద్దేవా చేశారు. గుంతల రోడ్ల చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో 'గుంతల రాజ్యం ఏపీ', 'వ ఏపీ హేట్స్ జగన్' పేరిట హాష్ టాగ్ లతో నిరసన తెలియజేశారు. జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కోట వినుత, టీడీపీ తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష తదితరులు పాల్గొన్నారు.

గూడూరు రూరల్: రాష్ట్రంలోని రహదారుల దుస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి కనువిప్పు కలిగించాలని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలు ఉమ్మడిగా గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. ఆదివారం గూడూరు – విందూరు రహదారి దుస్థితిని ప్రజలకు తెలియజేస్తూ టిడిపి, జనసేన పార్టీ నాయకులు రహదారి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: జగన్మోహన్ రెడ్డి పరిపాలన కాలం ముగిస్తున్నా రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి నెలవల సుబ్రహ్మణ్యం విమర్శించారు. ఆదివారం జనసేన మండల పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు సారధ్యంలో వేణుబాకం రోడ్డుపై గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, టిడిపి సూళ్లూరుపేట పట్టణాధ్యక్షులు ఆకుతోట రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోనుజకరయ్య, మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో..

'దిశ చట్టాన్ని సద్వినియోగం చేసుకోండి'

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

దిశ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ ఛైర్‌పర్సన్ మధుబాల, దిశ పోలీస్‌స్టేషన్ ప్రత్యేక అధికారి గిరిజ తెలిపారు. ఆదివారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అన్నమయ్య కూడలిలోని శాఖా గ్రంథాలయం, తిరుపతి గ్రంథాలయాధికారి జె.శివప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్‌పర్సన్ ఎన్.మధుబాల, విశిష్ట అతిధిగా దిశ పోలీసు స్టేషన్ ఎస్ఐ సుమతి, ప్రత్యేక అతిధిగా ఎఎస్ఐ గిరిజా విచ్చేసి దిశ చట్టం, మహిళా సాధికారికత అనే అంశంపై చర్చించారు. వారు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, లైంగిక దాడులను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిశ చట్టం అనే పేరుతో ఒక కొత్త చట్టాన్ని రూపొందించిందన్నారు. ఈచట్టం అమలు కోసం రాష్ట్రస్థాయిలో ఇద్దరు మహిళా అధికారులను నియమించారన్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా దిశ పోలీస్‌స్టేషన్లు కూడా ఏర్పాటు చేశారు. అప్పటికే ఉన్న మహిళా పోలీస్‌స్టేషన్లను దిశ స్టేషన్లుగా తీర్చిదిద్దారని, ప్రత్యేక కోర్టులు కూడా ఏర్పాటు చేయాలని చట్టంలో ప్రతిపాదించారని తెలిపారు. దిశ యాప్ కూడా మహిళలకు కొంతమేరకు ఉపయోగపడుతుందని యాప్ డౌన్‌లోడ్ చేయడానికి ప్రభుత్వం ఇటీవల క్యాంపెయిన్ కూడా నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో నియమించిన మహిళా సంరక్షణా కార్యదర్శులను కూడా ఇటీవల పోలీస్‌శాఖలో భాగం చేశారని ఆమె తెలిపారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రత్నప్రభ, డాక్టర్ గిరిజాకుమారి, న్యాయవాది సోనిక ధాగేత, హసున్నిస బేగం, వియ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ యన్.మునిలక్ష్మి, గ్రంథాలయాధికారి మీనా కుమారి, మునిరాజా, నాగరాణి, రెడ్డమ్మ పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ 106వ జయంతి వేడుకలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 106వ జయంతి సందర్భంగా స్థానిక పాత మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యార్లపల్లి గోపి మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారత దేశానికి ప్రధానమంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారిగా పేదప్రజలకు, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఐదు సెంట్లు భూమి ఇల్లు నిర్మాణం కోసం ఇవ్వడం జరిగిందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండడానికి 14 బ్యాంకులను జాతీయం చేయడం జరిగిందని, ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన మహిళ ఐరన్ లేడీగా గుర్తింపు పొందరని కొనియాడారు. మించల తేజోవతి, సుప్రజ దేవరాజులు, ఎన్ఎస్‌యుఐ నగర అధ్యక్షులు షేక్ జావిద్, పీసీసీ సభ్యులు రావనన్, మైనార్టీ నాయకులు అబ్దుల్ మజీద్‌పటేల్, లీగల్ సెల్ అధ్యక్షులు రవి పాల్గొన్నారు.

రాజేష్ కుమార్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నెల్లూరు జిల్లా కావలికి చెందిన పొనుగోటి రాజేష్ కుమార్ తిరుపతి జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలో గణితశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ రమేష్ బాబు పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆఫ్ సంపెరిస్టాటిల్టిక్ ఫ్లోస్ త్రూ చానల్స్ విత్ పర్మిబుల్ వాల్స్' అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు కర్నూలులోని రాయలసీమ యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. ప్రస్తుతం రాజేష్ కుమార్ శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో పరీక్షల నియంత్రణ అధికారిగా పనిచేస్తున్నారు. డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి రాజేష్ కుమార్ ను అభినందించారు.

ప్రభుత్వ వసతి గృహానికి కంప్యూటర్‌ను వితరణ చేస్తున్న దాతలు

ప్రభుత్వ వసతి గృహానికి కంప్యూటర్ వితరణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలో గల ప్రభుత్వ బాలుర వసతి గృహానికి హెల్పింగ్ టు అదర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మణికంఠ, సభ్యులు రఘునాథ్, శ్రీనివాస్, నాగరాజు కంప్యూటర్ ను అందించారని ప్రభుత్వ బాలుర వసతిగృహం పర్యవేక్షణ అధికారి షణ్ముఖరావు ఆదివారం తెలిపారు. బాలుర వారోత్సవాలలో భాగంగా సాంకేతికత వినియోగం, దుర్వినియోగం అనే అంశాలపై బాలురకు అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి సుధాకర్, ఉప పర్యవేక్షణ అధికారి త్రినాధ్ రావు, బాలుర సంక్షేమ అధికారి మోహన్ బాబు, శ్రీధర్ పాల్గొన్నారు.

రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టేస్తున్న పాలకులు: ఏఐకెఎస్

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయని ఏఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటమయ్య అన్నారు. బిఎన్‌కండ్రికలో బుర్ర చంద్రశేఖర్ అధ్యక్షతన ఆదివారం జిల్లా రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. సబ్సిడీలు పూర్తిగా విస్మరిండంతో రైతులు అల్లాడుతున్నారన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని, లేకుంటే దీనిపై పోరాటాలు చేపడుతామనిహెచ్చరించారు. ఈ సదస్సు లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు జనార్ధన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, కత్తిరవి, పార్థసారథి బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న పులివర్తి నాని

రక్షణ గోడను నిర్మించాలి: పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీలోని చెన్నాయిగుంట చెరువుకు ఆనుకుని ఉన్న రామచంద్ర నగర్ వద్ద స్థానిక ప్రజలకు రక్షణగా గోడను నిర్మించాలని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని డిమాండ్ చేశారు. ఆదివారం 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' లో భాగంగా రామచంద్ర నగర్‌లో పర్యటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం చూపుతామని స్థానిక ప్రజలకు నాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, అజిత్ భాష, మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, గ్రామ మహిళా అధ్యక్షురాలు అనసూయ, రాధాకృష్ణ, జ్యోతికృష్ణ, జనార్ధన్, పట్టాభి, రాంజీ, ప్రభాకర్, గంగాధర్, జనసేన నాయకులు సాయి, దామోదరం పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ: టిడిపి

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం కారణి మిట్ట గ్రామ పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బూత్ కన్వీనర్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి -1 కన్నయ్య నాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్-6, దామా మునెయ్య, మండల ఐటీడీపి కోఆర్డినేటర్ రమేష్, వెస్ట్ వరత్తూరు బూత్ కన్వీనర్ ధనయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు గుణశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుపుల మహేష్‌కు సమన్వయ సమావేశాల నిర్వహణ బాధ్యత

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం జనసేన టీడీపీ సమన్వయ సమావేశాల నిర్వహణ బాధ్యులు జాబితాలో జనసేన నుంచి మెరుపుల మహేష్ కు అప్పగిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఉభయ పక్షల సమా వేశాలు ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలు తనకు అప్ప గించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి, పిఏసి ఛైర్మన్ నాదేండ్ల మనోహర్‌కు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న మహేష్

గ్రామాల్లో కంపు కంపు..!

- లోపించిన పారిశుధ్యం
- ఇంటింటికీ రోగులు
- స్పందించని మండల శాఖాధికారులు

ప్రజాశక్తి - బాలాయపల్లి: ప్రత్యేకాధికారుల పాలనలోనూ పంచాయతీల్లో ప్రత్యేకత కానరావడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. గత ఏడాదిగా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో డ్రైనేజీల్లో పూడికలు, వీధుల్లో చెత్తకుప్పలు దర్శన మిస్తున్నాయి. దుర్గంధం వెద జల్లు తుండడంతో పాటు దోమలు విజృంభిస్తున్నాయి. అంటు రోగాలు వ్యాపిస్తాయని మండలం లోని యాచవరం, నిండలి, బాలాయపల్లి, అంబలపూడి, జయంపు, నిడిగల్లు, వాక్యం, అలిమిలి, కడగుంట, వెంగమాం బపురం, యాచవరం, అక్కసముద్రం సంగవరం పెరిమిడి, బైరవరం గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్న సమయంలో స్థానికంగా ఎలాంటి పారిశుధ్య కార్యాచరణను చేపట్టకపోవడంపై పలువురు విమర్శిస్తున్నారు.

రోడ్లపైనే ప్రవహిస్తున్న మురుగు నీరు

అధికారుల నిర్లక్ష్యం

గ్రామాల్లో పరిసరాలను పారిశుధ్యం లోపిస్తున్నా పట్టించుకున్న పాపాన పోయిన అధికారులు గానీ, నాయకులు లేరు. నిత్యం కాలువలా పారే మురుగు నీరుపై అధికారులు, పంచాయతీ సిబ్బంది కానీ సమస్యను పరిష్కరించాలనే ధ్యాస లేకపోవడం విడ్డూరంగా వుంది. గ్రామాలు పరిశుభ్రత పట్ల ఏమాత్రం పట్టింపు ఉందో ఇట్టే తెలుస్తుంది. ఏళ్ల తరబడి ఉన్న సమస్యను పరిష్కరించే మార్గాలను అన్వేషించకుండా కాలయాపన చేయడం అనేక విమర్శలకు తావిస్తోంది. అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా వంద లాది మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రాణాంతకమైన వ్యాధులు వ్యాపించక ముందే సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఫలితం లేని గ్రీన్ అంబాసిడర్లు

గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొన్నా చెత్త తీసుకుని పోయే పరిస్థితిలలో గ్రీన్ అంబాసిడర్లు లేరు. ప్రతిరోజూ ఉదయం తడి, పొడి చెత్తను సేకరించుకొని చెత్త నుండి సంపద కేంద్రాలకు తరలిం చాల్సిన గ్రీన్ అంబాసిడర్లు తమ కెందు కులే అని నిర్లక్ష్య ధోరణితో ఉంటున్నారు. ఇక తమకు జీతాలు లేకుండా ఎలా పని చేయాలో సందిగ్ధంలో వున్నారు. దీంతో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. ఏ అధికారులూ పట్టించుకున్న దాఖ లాలు లేవు. అంటురోగాలతో ఆస్పత్రి చుట్టూ పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న అపరి శుభ్రతను తొలగించాలని కోరుతున్నారు.

డ్రెయినేజీలు లేక వీధుల్లో పారుతున్న మురుగునీరు

ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా చేయాలి: ఆర్‌డివో

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను సరిచేయాలని డోర్ టు డోర్ సర్వే అధికారులు సిబ్బందికి సూచించారని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు డివిజన్ పరిధిలోని తహశీల్దారులు బూత్ లెవెల్ ఆఫీసర్లతో డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌పై ఆదివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అధికారులు, సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో తప్పులను సరి చేసేందుకు డోర్‌టు డోర్ సర్వే నిర్వహిస్తున్నామని ఫామ్ నెంబర్ 6, 7 వినియోగంపై క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు సిబ్బందికి సూచించారని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో సవరణలు వీలైనంత త్వరగా పార దర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో సవరణలు వీలైనంత త్వరగా పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమీక్షిస్తున్న గూడూరు ఆర్‌డివో కిరణ్‌కుమార్

ఉద్యోగుల్లో ఉత్తేజం నింపడానికే క్రీడలు..

ప్రజాశక్తి- రేణిగుంట : అమర రాజా ఉద్యోగుల్లో ఉత్తేజం నింపడానికే క్రీడలు నిర్వహిస్తున్నామని మంగళ్ ఇండస్ట్రీస్ ఏవిపి సుధాకర్ పేర్కొన్నారు. అమర రాజా 38వ ఫౌండేషన్ డే క్రీడల ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం అమర రాజా ఫౌండేషన్ డే సంబరాలు డిసెంబర్ 20వతేదీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అమర రాజా ఉద్యోగుల కోసం వివిధ రకాల క్రీడలు నిర్వహిస్తున్నారు. తిరుపతి ఎస్వీ అగ్రికల్చర్ కాలేజ్ గ్రౌండ్‌లో క్రికెట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎస్వి అగ్రికల్చర్ కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రవికాంత్ రెడ్డి, మంగళ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏవిపి సుధాకర్, మంగళ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జిఎం రమణకుమార్, అమర రాజా ఎలక్ట్రానిక్స్ జిఎం రమేష్ బాబు, మంగళ్ ఇండస్ట్రీస్ హెచ్ ఆర్ మేనేజర్ రవికుమార్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ క్రికెట్ ప్లేయర్స్ ముందు భద్రతని దృష్టిలో పెట్టుకొని ఆడాలని సూచిం చారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ మంచి టీం స్పిరిట్ తో ఆడాలని తెలిపారు. మన సంస్థ ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తూ ఉద్యోగులలో ఉత్తేజం నింపడం చాలా ఆనందకర విషయం అని తెలిపారు. అడిగిన వెంటనే ఆడటానికి గ్రౌండ్ ఇచ్చినందుకు డాక్టర్ రవికాంత్ కి కృతజ్ఞతలు తెలిపారు. మైదానంలో జరిగిన క్రికెట్‌లో రోస్ మేరీ టీం ఆర్చిడ్ టీం పై టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నారు. రెండో మ్యాచ్ తులిప్ అండ్ దాహ్లియ మధ్య మ్యాచ్ నిర్వహించారు. మొదట రోజ్మేరి టీం ఆర్చిడ్ టీం పై గెలుపొందింది. ఈ వేడుకకు 38వ ఫౌండేషన్ డే చైర్ పర్సన్ కిరణ్ కుమార్, కో చైర్ పర్సన్ విశోక్ కిరణ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కోఆర్డినేటర్ గా భాను ప్రకాష్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు ఎందుకు తొలగించారు?

మాజీ ఎమ్మెల్యే తనయుడు ఆగ్రహం

ప్రజాశక్తి -సత్యవేడు: 'నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడం ఏమిటి?' అని సత్యవేడు మాజీ ఎమ్మెల్యే ఎం సురాజ్ తనయుడు సూరజ్ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూరజ్ ఆనంద్ సత్యవేడు నియోజకవర్గం నుండి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల దీపావళి పర్వదినం సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, తదితర కీలక నాయకుల ఫోటోలతో ముద్రించిన ఫ్లెక్సీలను నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాల్లో ఏర్పాటు చేశారు. అయితే ఆ ఫ్లెక్సీలు గంటల

వ్యవధిలోనే తొల గించే శారని దీనికి కారణం అధికార పార్టీ నాయకులే అని ఆరోపిస్తూ సూరజ్ ఆనంద్ సత్యవేడు ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఎం సురాజ్ ఇక్కడ 10 ఏళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసి, నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్రవేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం ఆయన వారసుడిగా తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. తాను 2013 నుంచి వైసీపీలో కొనసాగుతున్నట్లు వివ రించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫొటోలతో నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ తాను ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తే వాటిని తొలగించాల్సిన అవసరం ఏమిటి? అని ప్రశ్నించారు. ఫ్లెక్సీలు తొలగించినంత మాత్రాన తనకు వచ్చిన నష్టమేమీ లేదన్నారు. ఈ చర్యలతో నియోజకవర్గంలో తనకు గుర్తింపు వచ్చింద న్నారు. ఫ్లెక్సీలను తొలగింపు విషయమై చట్టపర చర్యలు తీసుకునేందుకు ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి కూడా తీసుకు వెళతామని ఆయన తెలిపారు.

ఇందిరా గాంధీ సేవలు మరువలేనివి..

ఇందిరా గాంధీ సేవలను వివరిస్తున్న పుత్తూరు గ్రంథాలయ అధికారి మీనాకుమారి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని పుత్తూరు శాఖా గ్రంథాలయ అధికారి కె. మీనాకుమారి ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్కూలు ఎస్ఆర్ చెరువు ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జీవిత విశేషాలను, ఆమె పట్టుదల, రాజకీయ జీవితం వంటి పలు విషయాలు చర్చించారు. ఇందిరా గాంధీ ఆమె తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ జైలు నుండి రాసిన ఉత్తరాల ద్వారా ఉత్తేజితురాలై తనను తాను ఉన్నతంగా మలచుకున్నారని దేశ ప్రథమ మహిళా ప్రధానిగా అత్యున్నతంగా రాణించారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు భవిష్యత్తును ఉన్న తంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. మహిళల రక్షణకు దిశ చట్టాన్ని యువతులు, మహి ళలు, ఆయుధంగా వినియోగిం చుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, మహిళా పాఠకు లు, గ్రంథాలయ సిబ్బంది ఎం సుజాత పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : దేశ సేవలో ప్రాణాన్ని సైతం పోగొట్టుకున్న ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోయాయని తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంట శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గూడూ రు కాంగ్రెస్ కార్యా లయంలో ఇందిరా గాంధీ జయం తిని నిర్వహించా రు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నాయ కులు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరా గాంధీ సేవలు వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దర్శి నాగ భూషణం, చంద్రశేఖర్, నెహెమియా, తాజుద్దీన్, వేమయ్య పాల్గొన్నారు.



గూడూరులో ఇందిర గాంధీకి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిరుపతి(మంగళం): దేశ అభివృద్ధి కోసం తన తండ్రి నెహ్రూ అడుగుజాడల్లో తిరుగులేని మహిళా నాయకురాలిగా ఎదిగిన ఇందిరా గాంధీ ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు అన్నారు. ఇందిరాగాంధీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తమటం వెంకట నరసింహు లు ఆధ్వర్యంలో స్థానిక చెన్నారెడ్డి కాలనీలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం ఘనంగా ఉత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సమావేశంలో తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో తన తండ్రిని స్ఫూర్తిగా తీసుకొని ఇందిరమ్మ బ్రిటిష్ వారితో పోరాడిన తీరును వివరించారు. చిన్నవయసులోనే దేశం కోసం ఆమె చేసి పోరాటం, త్యాగాలనే కాకుండా దేశ తొలి మహిళా ప్రధానిగా ప్రజా సంక్షేమం కోసం ఆమె చూపిన పాలన దక్షతను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు మాట్లాడుతూ ఇందిరా గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నే ఖాన్, ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ బైలు గోపి, తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, తిరుపతి జిల్లా స్పోక్స్ పర్సన్ దూది రమేష్, ఎస్సీ సెల్ తిరుపతి అధ్యక్షుడు శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు చెంచయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, నాయకులు ఏ రాజశేఖర్, శ్రీనివాసులు, నాగరాజు, కృష్ణయ్య, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సఫి అహ్మద్ ఖాద్రికి సత్కారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గా నియమితులైన శుభ సందర్భంగా సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రినీ అంజాద్ జాలీ తదితరులు సన్మానించారు. తిరుపతిలోని గాయత్రి పీఠం వద్ద ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందిన ఎస్‌వి యు ఉర్దూ విభాగానికి చెందిన అంజాద్ అలీని అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాకు చెందిన మహల్ గురువు హజ్రత్ సయ్యద్ షా రియాజ్ బుఖరి, ఎస్‌వియు సెనేట్ మెంబర్ షేక్ మోహిద్దిన్ బాషా, సయ్యద్ తాకీ అహమద్ ఖాద్రి, సయ్యద్ సాకీబ్ ఖాద్రి షా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుమన అనో రెక్టల్ హాస్పిటల్ డాక్టర్ భాస్కరరావు

20 నుండి పైల్స్, పిష్టులాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని తుడా రోడ్డు మార్గంలోని తాతనగర్ లో అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద సెంటర్ , సుమన అనో రెక్టల్ హాస్పిటల్ లో ఈ నెల 20, 21 తేదీల్లో ఉచిత అవగాహన సదస్సు, ఫ్రీ కన్సల్టెంట్ ల ద్వారా రోగులకు ఉచిత శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అడ్వాన్స్‌డ్ ఆయుర్వేద సెంటర్ సుమన అనో రెక్టల్ హాస్పిటల్ డాక్టర్ ఎం.భాస్కర్ రావు పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఈ వ్యాధులపై రీసెర్చ్ చేస్తున్నామని క్షార సూత్ర, క్షార కర్మ, అగ్నికర్మల ద్వారా లేజర్ చికిత్స విధానంతో ఉచిత శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు. ఈ ఫ్రీ క్యాంపునకు వచ్చే రోగులు వారి పాత మెడికల్ రిపోర్ట్ లను వెంట తీసుకురావాలన్నారు. వివరాలకు 9849147330 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్లు సునంద, శుభం, జైపూర్‌కు చెందిన ఆదిత్య ఆసుపత్రి మేనేజర్ గోపి పాల్గొన్నారు.

డ్రెయినేజీ నీరు ప్రవహించడంతో ప్రమాదకరంగా మారిన రహదారి

రోడ్డుపై మురుగునీరు

వాహన చోదకులకు ఇక్కట్లు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అన్నిచోట్ల పరిసరాలు పరిశుభ్రం చేయాలని ఆదేశాలు చేస్తున్నా పుత్తూరు మున్సిపాల్టీలో అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో రోడ్డుపైనే మురుగు నీరు ప్రవహిస్తూ వాహన చోదకులకు ఇబ్బందికరంగా మారింది. తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పుత్తూరు పట్టణంలో స్థానిక కార్వేటి నగర్ రోడ్డు మండపం సమీపంలోని రోడ్డుపై డ్రైనేజీ నీళ్లు కాలువలో వెళ్లకుండా మురికి నీటితో పాటు చెత్త, మట్టి చేరడంతో డ్రైనేజీ కాలువలో వెళ్లాల్సిన నీరు రోడ్డుపై పారుతున్నాయి. ఆ రహదారిలో వెళుతున్న వాహనదారులకు జారి కిందపడి ప్రమాదానికి గురి అవుతున్నారు. అంతే కాకుండా ఆ వాసన పీలుస్తున్న సమీపంలోని ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. దోమలు చేరడంతో విష జ్వరాలు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి కాలువలో కూరుకుపోయిన మట్టి, చెత్తాచెదారాన్ని తొలగించి ప్రమాదాలు నివారించాలని, లేని పక్షంలో చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు కలిసికట్టుగా మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపడుతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

గుంతలమయమై ప్రమాదకరంగా మారిన రహదారి

గతుకుల రోడ్డు.. భయం గుప్పెట్లో ప్రజలు..

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ఆలత్తూరు రోడ్డు అయోమయ పరిస్థితిలో ఉంది. ఆ పంచాయతీలో క్రషర్లు ఎక్కువగా ఉండటంతో అక్కడి నుండి మెటల్ లారీలు రోజూ వందల సంఖ్యలో తోలడంతో రోడ్లు పూర్తిగా కంకర తేలి గుంతలమయం అయ్యింది. ఆలతూరు, పివికండ్రిగ పంచాయతీలకు వెళ్లే ఆర్టీసీ బస్సు గుంతల రోడ్డు కారణంగా మరమ్మతుకు గురైంది. ఆర్టీసీ బస్సు ఆపేయడంతో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీలో ఎవరైనా అనారోగ్యం పాలైతే కనీసం ఆటోలు పోవాలన్నా పరిస్థితి దుర్భరంగా వుంది. రోడ్డు మరమ్మతులకు టెండర్లు పిలిచి ఆరు నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్లు మాత్రం ఎవరూ ముందుకు రావడంలేదు. పుత్తేరీ, యాలత్తురు, టీవీ కండ్రిగ రైతులు ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం స్కూలుకు వెళ్లాలన్నా బడి పిల్లలు చినుకు పడితే వర్షపు నీటితో నిండిన గుంతల రహదారిపై కనిపించక భయాందోళనతో స్కూలుకు వెళ్లలేని దుస్థితి ఎదుర్కొంటు న్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఆ రోడ్డును బాగు చేసి తమకు సాయం చేయాలని ఆ మూడు పంచాయతీల ప్రజలు వేడు కుంటు న్నారు. మండల ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఆ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

శాలివాహనులకు వైసీపీ చేసిందేమీ లేదు: టిడిపి

పజాశక్తి-రేణిగుంట: శాలివాహన సామాజిక వర్గానికి వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదని శాలివాహన సమితి తిరుపతి టిడిపి పార్లమెంటు అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ అన్నారు. ఆదివారం రేణుగుంట పరిధిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆముదాల తులసీదాస్ మాట్లాడుతూ సనాతనంగా కుమ్మరుల చేతి వృత్తుల ద్వారా ఆవిష్కృతమైన వస్తువులను నేటి తరం వరకు వినియోగిస్తున్నారంటే కుమ్మరుల ఆవశ్యకత ఈ సమాజానికి ఎంత ఉందో అర్థమవుతుందన్నారు. అలాంటి శాలివాహన సామాజిక వర్గానికి సంబంధించి వైసిపి ప్రభుత్వం ఎలాంటి లబ్ధి చేకూర్చిందో బహిర్గతం చేయాలన్నారు. అనాదిగా కాలుష్య రహిత వినాయక విగ్రహాలను తయారు చేసుకునే కుమ్మరులకు మట్టి సేకరణలో అడ్డు తగిలారని, ఇది ఎంతటి వివక్ష చూపుతున్నారో అర్థమవుతుందన్నారు. శాలివాహన సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరూ టిడిపినే నమ్ముకున్నారని, రాబోవు ఎన్నికల్లో ఓట్ల ద్వారా శాలివాహనుల సత్తా వైసీపీ ప్రభుత్వానికి చూపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర శాలివాహన కమిటీ సభ్యులు పొన్న రవికుమార్, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు జి నరసింహ యాదవ్, గాండ్ల సాధికార కమిటీ నాయకులు జగన్నాథం, తెలుగు యువత అధికార ప్రతినిధి పెరుమాళ్ మధు, వడ్డెర సాధికార సమితి పార్లమెంటు కన్వీనర్ కోనంగి శ్రీరామ్, నాగలాపురం టిడిపి అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, తెలుగు యువత టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు ఆవుల రాంప్రకాష్ యాదవ్, సురేష్ కుమార్ యాదవ్, శ్రీరాములు రెడ్డి, బాలాజీ, సుధాకర్, లక్ష్మయ్య, జీవన్ పాల్గొన్నారు.

మాట్లాడుత్ను టిడిపి నాయకులు

ఏపీ ఎస్‌సి, ఎస్‌టి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా రామ్మూర్తి

రామ్మూర్తిని అభినందిస్తున్న ఎంఇవో బాబ్జి

ప్రజాశక్తి-పాకాల: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులుగా కె రామ్మూర్తి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఏకగ్రీవం గా ఎన్నికైన రామ్మూర్తిని మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కె బాబ్జీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సమస్యల పట్ల అతనికున్న పోరాట పటిమను కొనియాడారు. భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామయ్య, ప్రభు, వెంకటస్వామి, యువరాజు, చంద్రశేఖర్, వెంకట రత్నం, సీనియర్ సిటిజన్స్ వెంకటస్వామి, మునిరత్నం పాల్గొన్నారు.